# రాష్ట్రంలో రైతుల పరిస్థితి చూస్తుంటే చాల బాధకరంగా ఉంది

**- మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ**

**వైసీపీ అధికారంలోకి వస్తే రైతు రాజు అవుతారని అన్న జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పుడు రైతులను గాలికి వదిలేసి రైతులు ఆత్మహ త్యలు చేసుకుంటున్నా పట్టించుకోవడం లేదు. ఇది వైసీపీ చూపిస్తున్న పనితీరు అన్న మాజీ మంత్రి భూమా అఖీలప్రియ**

నంద్యాల, అక్టోబరు 26 ప్రభాతవార్త ప్రతినిధిః

గతంలో చాల మంది మంత్రులు పనిచేశారు కానీ రైతుల సమస్యలపై స ్పందించి రైతులకు ప్రాధాన్యత ఇచ్చేవారు. ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం మాత్రం రైతుల సమస్యలను గాలికి వదిలేస్తున్నారు. రాయలసీమలో రైతులు ఇబ్బందులు పడుతుంటే, ఆత్మహత్యలు చేసుకుంటుంటే రాయలసీమ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఏమిచేస్తున్నారని వీరికి రైతు సమస్యలు కనబడవా అని మాజీ మంత్రి అఖీలప్రియ ప్రశి ్నంచారు. సాగునీటి సలహాదారులుగా ఉన్న గంగుల ప్రభాకర్‌రెడ్డి ఏమిచేస్తున్నారు. ఇంతవరకు ఒక్క మీటింగ్ కూడ ఏర్పాటు చేయలేదు. రైతుల సాగునీటి కోసం ఏ పరిస్కారం చేయలేదు అలాంటప్పుడు ఎందుకు ఈ పదవులు అని



ప్రశ్నించారు. ఐదురోజుల్లో కెసికెనాల్ రైతులకు నీరు తెపి ్పంచాలి లేదంటే ఆళ్లగడ్డ ఎమ్మెల్యే, సాగునీటి సలహాదారులు మాకు చేతకాదని ఒప్పుకోండి లేదంటే రైతులకు సాగునీరు తీసుకురావాలన్నారు. మీకు చేతకాకపోతే మేం రైతులతో కలిసి అధికారులపై వత్తిడితీసు కువచ్చి కెసికెనాల్‌కు నీరు తీసుకువస్తామని ఎమ్మెల్యే, సాగునీటి సలహాదారుడు గంగుల ప్రభాకర్‌రెడ్డికి తెలియ జేశారు. రైతుల సమస్యలను రాజకీయంగా పక్కనపెట్టి రైతుల సమస్యలను అదుకోని వారి సమస్యలకు పరిష్కారం చేసి సాగనీరు అందించాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యేకు మాజీ మంత్రి అఖీలప్రియ సూచించారు.

---

**ఎర్ర మట్టి తవ్వకాలు యదేచ్ఛగా సాగుతున్నాయి.. లేదు అని చెప్పలేని విధంగా ఆయా ప్రాంతాలలో తవ్వకాలతో ఏర్పడిన గుంతలున్నాయి. కొందరు ఎర్రమట్టి తరలింపు జీవనోపాధిగా పెట్టుకుని భారీ యంత్రాలు, భారీ వాహనాలతో పని చేస్తున్నారు. నగర శివార్లలో ఎర్రమట్టి తవ్వకాలకు ఇటు మైనింగ్ విభాగం నుంచి గాని, అటు రెవెన్యూ అధికారుల నుంచి గాని ఎలాంటి అనుమతులు లేవు. ఆ విషయంలో పూర్తి స్పష్టత ఉంది. అదే క్రమంలో ఎర్రమట్టి తరలింపులో వచ్చే ఆదాయంలో అధికారులకు వాటా ఉందా లేదా అనే వాదనపై స్పష్టత లేదు. కానీ స్థానికులు మాత్రం బలంగా బల్లగుద్ది మరీ చెబుతున్నారు. అధికారులకు వాటా ఉంది అని. అలా వాటాలు లేకపోతే నిత్యం ఎక్కడపడితే అక్కడ ఎర్రమట్టి తవ్వకాలు జరుగుతున్న ఎందుకు ఊరుకుంటున్నారని వారు నిలదీస్తున్నారు. మరి స్థానికులు చెబుతున్నది నిజమా కాదా అనే విషయం విషయం పక్కన పెడితే... తవ్వకాలు జరుగుతున్న దృశ్యాలు... మట్టి తరలించే టిప్పర్లు సజీవ సాక్ష్యాలుగా కనిపిస్తున్నాయి..!**

- అధికారులకు వాటాలున్నాయా ..?
- అధికారులను మేనేజ్ చేశామంటున్న మాఫియా
- కర్నూలు నగర శివార్లలో భారీ ఎత్తున తవ్వకాలు

కర్నూలు ప్రభాతవార్త :






• వివరాలు 2లో

---

# ఏసిబి వలలో.. అవినీతి చేప..!

- రూ.30 వేలు ఇస్తే చుక్కల భూమిని మాములు భూమిగా చేస్తా.....
- రూ. 20 వేలకు ఒప్పుకోలు...ముందుగా రూ. 5 వేలు ఇవ్వడానికి ఒప్పందం
- ఏసిబికి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ జూనియర్ అసిస్టెంటు

**చుక్కల భూమిని మాములు భూమిగా తయారుచేసి ఇస్తానంటూ అదికూడ తనకు రూ.30 వేలు ఇస్తే చేస్తానని డిమాండ్ చేయగా చేసేది లేక ఆ పేద రైతు రూ.20 వేలకు ఒప్పుకొని ముందుగా రూ.5 వేలు ఇస్తుండగా ఏసిబి డిఎస్పీ వెంకటాద్రి నేతృత్వంలో అవినీతి చేప అయిన కశెట్టి కిరణ్‌కుమార్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న వైనం నంద్యాల జిల్లా రిజిస్ట్రేషన్ అఫీసులో గురువారం చోటుచేసుకుంది. ఎసిబి డిఎస్పీ చెప్పిన వివరాల మేరకు**

**నంద్యాల, అక్టోబరు 26, ప్రభాతవార్త ప్రతినిధిః** రుద్రవరం మండలం చిత్రేనిపల్లె గ్రామానికి చెందిన చిన్నప్పకు చెందిన 3.20 ఎకరాల భూమి చుక్కల భూమిగా చూపిస్తుండేదని ఆయన చెప్పారు. దీంతో చిన్నప్ప స్పందన కార్యక్రమంలో జూలై 12వ తేదిన కలెక్టరుకు ధరఖాస్తు చేసుకు న్నారు. దీనిని సహాజభూమిగా తయారుచేయాలని అదేశాలు జారిచేశారు. దీంతో చిన్నప్ప జిల్లా సబ్ రిజిష్టర్ కార్యాలయానికి వినతిపత్రంతో చేరుకు న్నారు. అయితే అక్కడ అఫీసుకు వెళ్లిన ప్రతి వ్యక్తిని జలగలగా పీడిస్తున్న జూనియర్ అసిస్టెంటు కిరణ్‌కుమార్ కన్ను చిన్నప్పపై పడిందని డిఎస్పీ తెలిపారు. నీ భూమిని మాములు భూమిగా తయారుచేసి ఇస్తాను రూ.30 వేలు ఖర్చు అవుతుందని చెప్పడం జరిగింది దీంతో పేద రైతు



అయిన చిన్నప్ప ఎట్టకేలకు రూ.20 వేలకు ఒప్పు కోవడం జరిగింది. ఆ డబ్బులు తనవద్ద లేక ఇతరుల వద్ద రూ.5 వేలు అప్పుచేసి జిల్లా సబ్‌రిజిష్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. ఆ డబ్బులను తనకు డైరెక్టుగా ఇవ్వవద్దని డ్రైవర్ ప్రకాష్‌రెడ్డి వస్తాడు అతనికి ఇచ్చి పంపాలని అవినీతి తిమింగళమయిన కిరణ్‌కుమార్ చిన్నప్పకు సూచించారు. దీంతో చిన్నప్ప మా కార్యాలయాన్ని సంప్రదించడం జరిగిందని డిఎస్పీ చెప్పారు. ఆరూ.5వేల డబ్బును రిజిష్ట్రర్ కార్యాల యం ఎదురుగా ఉన్న కూల్‌డ్రింక్‌షాపులో ఇవ్వా లని సూచించడంతో అక్కడ డ్రైవర్‌కు డబ్బులు ఇస్తుండగా అక్కడే మాటువేసిన మేం అతన్ని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని విచారించగా జూనియర్ అసిస్టెంటు అదేశించగా తాను ఈపనిచే శానని ఒప్పుకున్నారని చెప్పారు. దీంతో జూనియర్ అసిస్టెంటును విచారించగా తాను చేసినతప్పును ఒప్పు కున ్నట్లు డిఎస్పీ చెప్పారు. జూనియర్ అసిస్టెంటు కిరణ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు.ఈయన వెంట సిఐ, ఎస్ఐలు ఉన్నారు.

---



## ప్యాపిలి రాజకీయాలలో..

- : అలకబూనిన ప్యాన్ నాయకులు, కార్యకర్తలు
- : కార్యక్రమాలకు దూరమవుతున్న క్యాడర్
- : టిడిపిలోకి పెరుగుతున్న వలసలు
- : ధర్మారంకు రాజకీయ పట్టు చిక్కేనా
- : కెయి, కోట్ల వర్గాల అందని సహకారంలో
- : రానున్న ఎన్నికలలో తగ్గనున్న ఫ్యాన్ స్పీడు
- : మండలంలోని బుగ్గన పట్టు నిలుపుకునేనా..

**రాజకీయాలలో నాయకులు తలరాతలు తారుమారు అవుతుంటాయి. ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన నేతలు కూడ కాలం కలిసి రాకపోతే ఉనికిని కోల్పోవాల్సి వస్తోంది. డోన్ నియోజకవర్గాన్ని శాసించిన అగ్రనాయకులకు రాజకీయంగా అనవాలు కూడ లేని దుస్థితి ఏర్పడింది. దశాబ్దాల పాటు రాజకీయచక్రం తిప్పిన నేతలు నియోజకవర్గ రాజకీయాలకు దూరమయ్యారు. నియోజకవర్గంలో కీలకమైన మండలంగా గుర్తింపు పోందిన ప్యాపిలి మండలంలో రాజకీయాలు స్థబ్దతగా మారాయి. కోట్ల, కెయి కుటుంబాలకు అధిపత్య పోరు రాజకీయాలకు అలవాలమైన మండలంలో నేడు రాజకీయాలలో నిశబ్ద వాతావరణం నెలకోంది. గత దశాబ్ద కాలంగా ప్యాపిలి మండలంలో ప్యాన్‌గాలి బలంగా వీచి బుగ్గనకు కంచుకోటగా మారింది. రాష్ట ఆర్ధికశాఖ మంత్రి బుగ్గన ప్రాతినిధ్యం వహిస్తున్న ప్యాపిలి మండలంలో ప్యాన్‌లో వినిపిస్తున్న అసమ్మతి రాగాలపై ప్రభాతవార్త కథనం.**

2లో

**ప్యాపిలి అక్టోబరు26 ప్రభాతవార్త :** 1978 నుండి 2009 ఎన్నికల వరకు ప్యాపిలి మండలం కెయి, కోట్ల కుటుంబాల మద్య రాజకీయ అధిపత్యానికి నాందిగా నిలిచింది. పలు ఎన్నిక లలో ప్యాపిలి మండలంలో కెయి కుటుంబానికి అండగా నిలి చింది. 2004 ఎన్నికలలో మాత్రం కోట్ల కుటుంబానికి అసరాగా నిలిచి రాజకీయమార్పుకు నాందిగా మారింది. నియోజకవర్గ పునర్వి భజన తరువాత జరిగిన 2009 ఎన్నికలలో కూడ కెయి కుటుం బానికి అండగా నిలిచి అధిపత్యాన్ని నిలిపింది. అయితే 2014 ఎన్నికల నాటికి డోన్ నియోజకవర్గ రాజకీ యాలలో కలిగిన పెనుమార్పుల ప్రభావం ప్యాపిలి మండలంలో కూడ కనిపించాయి. 2014 ఎన్నిక లలో కోట్ల కుటుంబం ఆలూ రుకు మారిపోవడం, కెయి కుటుం బం తరుపున కెయి.ప్రతాప్ రాజకీయ రంగ ప్రవేశం చేయడం జరిగింది. దీనితో ప్యాపిలి రాజకీ యాల నుండి కోట్ల కుటుంబం దూరంగా కావడంతో రాజకీయాలు మలుపు తిరిగాయి. వైకాపా అభ్యర్ధిగా పోటి చేసిన బుగ్గన మండల ప్రజలు దాదాపు ఎనిమిది వేల మెజారిటిని అందించి అండగా నిలిచారు. కాని రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం రావడంతో వైకాపా ఎమ్మెల్యేగా గెలిచిన బుగ్గన ప్రతిపక్షనేతగా వ్యవహరించారు. 2019 ఎన్ని కలలో కూడ వైకాపా నుండి పోటి చేసిన బుగ్గనకు పట్టణ ప్రజలు 2600 మెజారిటిని అందించగా, మండలంలో 11 వేల మెజారిటి అందించి బుగ్గనకు కంచుకోటగా మార్చారు. రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి..

---

## ఎస్‌బిఐలో అగ్నిప్రమాదం

**నంద్యాల క్రైం, అక్టోబరు 26,ప్రభాతవార్తః** నంద్యాలలోని సంజీవనగర్ స్టేట్ బా ్యంకు అఫ్ ఇండియాలో గురువారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం సంభవించింది. బ్యాంకులో నుండి పొగలు వస్తుండడంతో సెక్యూరిటి సిబ్బంది అగ్నిమాప దళానికి సమాచారం అందించారు. వెంటనే ఆ శాఖ సిబ్బంది మంటలను అర్పివేశారు. ఈ అగ్నిప్రమాదం వల్ల ఏసిలు, కొంత ఫర్నిచర్ స్వల్పంగా దగ్ధం అయ్యాయి. కేవలం షాట్‌సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదం సంభవించిందని బ్యాంకు అధికారులు వెల్లడించారు. అస్తినష్టం జరగలేదని బ్యాంకులోని ఫైళ్లు ప్రమాదంలో కాలిపోయాయని ఖాతాదారులు అందోళన చెందాల్సిన అవసరం లేదని బ్యాంకు అధికారులు వెల్లడించారు.




---

## పోలీసు ఆయుధాల ప్రదర్శన..!

**కర్నూలు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా ప్రతీ ఏటా అమరవీరులను స్మరించుకుంటూ నిర్వహించే ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కృష్ణకాంత్ ప్రారం భించారు. జిల్లా పోలీసు కార్యాలయం లోని పరేడ్ మైదానంలో జిల్లా పోలీసులు వినియోగించే ఆయుధాలు, కమ్యూనికేషన్, ఫింగర్ ప్రింట్ పరికరాలు, పాల్కన్ వాహనం ను ఓపెన్ హౌస్ కార్యక్రంలో భాగంగా ప్రదర్శనలో ఉంచారు. పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా 2 రోజుల పాటు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసు వ్యవస్థ పనితీరు గురించి , పోలీసులు తమ దైనందిన విధుల్లో వినియోగించే వివిధ రకాల ఆయుధాలు, పరికరాల గురించి కళాశాల, పాఠశాల విద్యార్ధిని, విద్యార్దులు తెలుసుకోవాలన్నారు. పోలీసు శాఖలో చేరే విధంగా ఈ కార్యక్రమం ద్వారా విద్యార్ధులలో, యువతలో ఉత్సాహాన్ని కల్పిస్తున్నామన్నారు. ఒపెన్ హౌస్ లోని ఆయుధాల గురించి విద్యార్ధులకు అవగాహన కల్పించారు. ఎలాంటి సందర్భంలో ఏ ఆయుధాన్ని వినియోగిస్తారు, వాటి పని తీరు గురించి అవగాహన కల్పించారు. ప్రదర్శనలో డాగ్ స్క్వాడ్ బృందాలు, డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్, హెచ్ హెచ్ ఎమ్ డి గ్యారెట్, డిఎస్ ఎమ్ డి గ్యారెట్, ఎక్స్ ప్లోజివ్ డిటెక్టర్ , డ్రాగన్ లైట్ , ప్రోడర్, బాంబు డిస్పోజల్ టీం , ఎక్స్ టెన్సన్ మిర్రర్ , బాంబు సూట్, వెహికల్ ఇన్ స్పెక్షన్ మిర్రర్, బాంబ్ బ్లాంకెట్ , బాంబ్ షీల్డ్, లెడిష్ ఎన్ క్లోజర్, 410 మస్కెట్ , .22 రైఫిల్, ఎల్ ఈ ఇన్ ఫీల్డ్ షార్ట్ మాగజైన్ , . 303 జి.ఎఫ్ రైఫిల్, 12 బోర్ పంప్ యాక్సన్‌గన్, 7.62 ఓఓ శీఒఖీ, 7.62 ఓఓ ఈంఒ, ఏ.కే 47 రైఫిల్, యుబి జిఎల్, 5.56 ఇన్సాస్ రైఫిల్, 9 ఎం. ఎం. కార్బైన్, .380 రివాల్వర్, 9 ఎం.ఎం ఫిస్టోల్, గ్లాక్ పిస్టల్, విఎల్ పిస్టోల్, .303 రైట్ గన్, 1.5 ఫెడరల్ గ్యాస్ గన్, 38 ఎమ్ ఎమ్ మల్టీ సెల్ లాంచర్,51మోర్టర్, ఇన్ స్ట్రక్షనల్ గ్రానైడ్, ఫైబర్ లాఠీ, బి.పి జాకెట్, స్టోన్ గార్డు, హెల్మెట్, బాడీ ప్రొటెక్టర్ , . 303 ఎల్ ఎమ్ జి, 7.62 ఎల్ ఎమ్ జి , పాల్కన్ వాహనం, ఆయుధాలను ప్రదర్శనలో ఉంచారు. సిస్టర్ స్టాన్సిలాస్ మెమోరియల్ స్కూల్, కెవియర్ కళాశాల, మాంటిస్సోరి స్కూల్, సెయింట్ జోసఫ్ స్కూల్, రవింద్ర విద్యానికేతన్ స్కూల్, లిటిల్ కాలర్స్ స్కూల్, ఐడియల్ స్కూల్, అథీనా స్కూల్ , శ్రీ లక్ష్మి పాఠశాలల విద్యార్దులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస రెడ్డి ,ఆర్ ఐలు రమణ, పోతు రాజు, ఆర్ ఎస్సైలు, కమ్యూనికేషన్, ఫింగర్ ప్రింట్ పోలీసుసిబ్బంది ఉన్నారు.



---

## అచ్యుమెంట్ సర్వే పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

- ఎస్పీజీ, సెయింట్ జోషఫ్ పాఠశాలలను అకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టరు
- నిర్లక్ష్యం, అలసత్వం వహించినా కఠిన చర్యలు : కలెక్టరు

**నంద్యాల విద్య, అక్టోబరు 26,ప్రభాతవార్తః** జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో 3,6,9 తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టేట్ ఎడ్యుకేషనల్ అచ్యువ్‌మెంట్ సర్వే పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ హెచ్చరించారు. గురువారం పట్టణంలోని ఎస్పీజీ, సెయింట్ జోషఫ్ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థుల ఎస్ఈఎఎస్ పరీక్ష ప్రిపరేషన్‌పై కలెక్టరు అకస్మీకంగా తనిఖీ చేశారు. ఈసందర ్భంగా మాట్లాడుతూ పిల్లలను తగు రీతిలో సన్నద్ధం చేయాలని హెచ్ఎంలను అదేశించారు. ప్రాక్టీస్ పేపర్లను విద్యార్థులతో తప్పనిసరిగా పరీక్ష రాయించాలని సూచించారు. ఈసర్వేకు ఎంపికయిన ప్రతి పాఠశాలలో పరీక్షలను ప్రతిష్టాత్మకంగా తీసకొని పిల్లలను తగు రీతిలో సన్నద్ధం చేయాలని అదేశించారు. మండల్లాలోని తహశీల్దార్లు, ఎంపిడిఓలు, నియోజకవర్గ స్థాయిలోని స్పెషల్ అఫీసర్లు కూడ పాఠశాలలు సందర్శించి పరీక్షలను పరిశీలించాలని అదేశించారు. విద్యార్థుల ప్రాక్టీస్‌పై మండలంలోని విద్యాధికారులు ప్రతిరోజు డిఇఓకు నివేదిక ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రతిరోజు విద్యార్థులచే ప్రాక్టిస్ చేయిస్తున్నట్లు ఫోటోలు అధికారిక



వాట్సాప్ గ్రూప్‌లో షేర్ చేయాలని కలెక్టరు అదేశించారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి లలితా, ఎంఇఒ బ్రహ్మం, అయా పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.

---

## అశేష భక్తజనం మద్య మాలమల్లేశ్వర స్వామి.. రథోత్సవం

**- పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తులు**



**హోళగుంద,అక్టోబరు 26,ప్రభాతవార్త** మండలంలో నెరణికి,నెరణికి తాండ, కొత్తపేట గ్రామాల మద్యను ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి రథోత్సవం గురువారం సాయంత్రం అశేష భక్తజనుల మద్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్బంగా దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు ఆద్వర్యంలో ఉదయాన్నే సింహాసన దేవాలయంలో కొలువైన శ్రీ మాలమల్లేశ్వర ఉత్స వమూర్తులకు వేదపండితులు మంత్రోచ్చ రణల మద్య ప్రత్యేకపూజలు నిర్వహించారు. సాయంత్రం ప్రతాంగ హోమం,ప్రత్యేక పూజలు నిర్వహించి రథాన్ని స్థానిక ఎదురు బసవన్న గుడి వరకు భక్తులు లాగారు. రథోత్సవం లాగడానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి పోటీపడ్డారు. రథోత్సవం తిలకించడానికి ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుండి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ అన్ని ఏర్పాట్లు కల్పించారు. రథోత్సవం కార్యక్రమం సందర్బంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు, హోళగుంద ఎస్ఐ శ్రీనివాసులు ఆద్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు,భక్తులు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



---

## నూతన ముసాయిదా ఓటర్ల జాబితా

**: నేటి నుండి సంబంధిత కార్యాలయాలలో ప్రదర్శణ**

**కర్నూలు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో తయారుచేసిన నూతన ముసాయిదా ఓటర్ల జాబితాను శుక్రవారం నుంచి ప్రదర్శించనున్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్-2024 లో భాగంగా కర్నూలు జిల్లా యొక్క ఓటర్ల జాబితా రూపొందించారు. శుక్రవారం నుంచి అన్ని పోలింగ్ కేంద్రాల పాటు, తాసిల్దార్ కార్యాలయాలు, ఎన్నికల నమోదు అధికారి కార్యాలయాలు, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రదర్శించనున్నారు. ఓటర్లు జాబితాను పరిశీలించుకుని కొత్త ఓటర్ నమోదు కాని, చిరునామా మార్పులకు సంబంధించిన అర్జీలను డిసెంబర్ 9వ తేదీ వరకు ఆయా కార్యాలయంలో ఇవ్వవచ్చును. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఒక ప్రకటనలో సూచించారు

---

## నేడు కల్లూరులో జగనన్నకు చెబుదాం

**- స్పందన కార్యక్రమం**

**కర్నూలు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** ఈనెల 27 వ తేదీన కల్లూరు మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కల్లూరు ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరిస్తామని, ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# ఎర్రమట్టి మాఫియా..!

**(తరువాయి)** కొందరు ఎర్రబట్టి తరలింపుతో కోట్ల రూపాయలకు పడగలెత్తుతున్నారు. చివరకు ప్రభుత్వ స్థలాల్లోనూ, డీ పట్టా భూముల్లోనూ ఇష్టారాజ్యంగా తవ్వేస్తున్నారు. కర్నూలు మండల పరిధిలో ఎర్రమట్టి తవ్వకాలకు అడ్డే లేదు. ఎర్రమట్టి తవ్వకాలను అధికారులు ఎందుకు ఉపేక్షిస్తున్నారు అనే విషయాన్ని స్థానికులు పదే పదే బహిరంగంగా ప్రశ్నిస్తున్నారు. అధికారులు తమను కాదన్న చందంగా తప్పించుకు తిరుగుతున్నారే కానీ ఎర్రమట్టి తవ్వకాలకు చెక్ పెట్టడం లేదు.

కర్నూలు నగర శివార్లలో ఎర్రమట్టి దందా రోజురోజుకు విస్తరిస్తోంది. ప్రధానంగా కర్నూలు రూరల్ మండల పరిధిలో ఎర్రమట్టి తవ్వకాలు అడ్డు అదుపు లేకుండా సాగుతున్నాయి. నూతన పల్లె, పసుపుల, దిన్నదేవరపాడు, తాండ్రపాడు తదితర గ్రామాల పరిధిలో ఎర్రమట్టి తవ్వ కాలు చాలా కాలంగా సాగుతున్నాయి. నగర శివార్లలో కొత్తగా వెలుస్తున్న రియల్ ఎస్టేట్ వెంచర్లకు ఎర్ర మట్టిని తరలిస్తున్నారు. రియల్ ఎస్టేట్ వెంచర్లు వేసిన ప్రాంతంలో గుంతలు ఉన్నచోట ఎర్ర మట్టి వేసి ఆయా గుంతలు పూడ్చి వాటిపై ప్లాట్లు వేసి అమ్ముతున్నారు. వెంచర్ వేసిన స్థలం రోడ్డు కన్నా తగ్గులో ఉంటే వెంచర్ అంతా మట్టి వేస్తారు. ఇక ప్రభుత్వ స్థలాలైన బంజరు, వాగులు, వంకలు లాంటి ప్రాంతాలలో వెంచర్లు వేస్తే ఆ స్థలాన్ని చదును చేసేందుకు పెద్ద ఎత్తున ఎర్రమట్టి తరలిస్తారు. ఇలాంటి పనులకు టిప్పర్లతో వందలు వేల పర్యాయాలు మట్టిని తరలిస్తారు. ఇందుకుగాను ఇప్పటికే కొన్ని గుట్టలు, కొండలు మాయమైపోయాయి. తాజాగా నూతనపల్లె గ్రామ పొలిమేర పరిధిలో సర్వేనెంబర్ 200 డీ పట్టా స్థలాన్ని ఈ ఎర్రమట్టి మాఫియా తీసుకుంది. అక్కడ భారీ ఎత్తున తవ్వకాలు సాగిస్తూ రియల్ ఎస్టేట్ వెంచర్లకు నిత్యం తరలిస్తూనే ఉన్నారు. అదే క్రమంలో అక్కడ ఉన్న ఒక చెరువును కూడా ఎర్రమట్టితో పూడ్చి ప్లాట్లు వేసే ఉద్దేశంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇతర ప్రాంతాలలో కూడా ఇదే పరి స్థితి ఉంది. ఎర్రమట్టిని తరలించే విషయం స్థానికులకే కాక రెవెన్యూ అధికారులకు, గ్రామ రెవెన్యూ అధికారులకు కూడా నిత్యం కనిపిస్తూనే ఉంటుంది. ఎర్ర మట్టి తవ్వకాలకు మైనింగ్ అనుమతులు ఏమాత్రం లేవు. గతంలో ఉన్న ఒక మైనింగ్ అధికారిణి దాడులు చేసి కేసులు నమోదు చేసి టిప్పర్లను సీజ్ చేస్తానని మందలించారు. అప్పటికి వారు ఆ అధికారిణిని ఇతర కారణాలతో మభ్య పెట్టారు. అయినప్పటికీ తప్పనిసరిగా పర్మి ట్లు తీసుకోవాల్సిందే అని, అందుకుగాను టెంపరరీ పర్మిట్లు ఇస్తామని ఆమె పేర్కొన్నారు. ఆ మేరకు ఎర్రమట్టి మాఫియా టెంపరరీ పర్మిట్లు తీసుకునేం దుకు సిద్ధమయింది. ఈ లోపు ఆ అధికారి బదిలీపై వెళ్లిపోయారు. అంతేగాక మైనింగ్ విభాగాన్ని రెండు భాగాలుగా విడదీసి నంద్యాల జిల్లాలో ఒక భాగాన్ని ఏర్పాటు చేశారు. ఇక ఆ తర్వాత టెంపరరీ పర్మిట్ల ఊసే లేదు.

ఇదిలా ఉండగా ఎర్రమొరుసు తరలించే వ్యక్తులను మాఫియాగా ఎందుకు పేర్కొన్నారనే విషయంలో స్థానికులు కొన్ని కథనాలు వినిపిస్తున్నారు. ఆయా గ్రామాల పరిధిలోని కొందరు ఎర్ర మట్టి తరలింపును అడ్డుకోవడం జరిగిందని, వారిని ఎర్రమట్టి తరలించేవారు వేరువేరు రకాలుగా బెదిరించారని, కొందరికి వార్నింగ్ ఇచ్చారని సమాచారం. తమకు ఇష్టం వచ్చిన రీతిలో తవ్వేస్తాం.. అమ్ముకుంటాం.. అడగడానికి మీరెవరు.. అవసరమైతే వెళ్లి అధికారులకు ఫిర్యాదు చేసుకోండి.. అంటూ వార్నింగ్ ఇచ్చారు. అంతే కాక రెవెన్యూ అధికారులను మేం మేనేజ్ చేశామని బహిరంగంగా చెబుతున్నారు. ఈ మాఫియా వెనుక స్థానిక నాయకులు ఉన్నారనే అపవాదు కూడా ఉంది. అయితే ఆయా నాయకులు ఎర్రమట్టిన అక్రమంగా అమ్ముకొనే స్థాయికి దిగజారలేదనే చర్చ కూడా జరుగుతోంది. ఈ మాఫియా వ్యక్తులు నాయకుల పేర్లు చెబుతున్నారని అంటున్నారు. అటు నాయకులపై నిందలు వేస్తూ.. అధికారులకు అవినీ తిని పరిచయం చేస్తూ.. స్థానికులను భయ పెడుతూ.. ఎర్రమట్టిని తరలిస్తున్న వారిని అడ్డుకోవలసిన రెవెన్యూ అధికారులు వారితో కలిసి పోయారా... లేక మరి ఏదైనా కారణం ఉందా అనే విషయంలో స్థానికులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా కర్నూలు నగర శివార్లలో ప్రతి రోజు వందల లోడ్ల ఎర్రమొరుసు తరలిస్తున్నారన దంలో సందేహం లేదు. ఇంత భారీ స్థాయి అక్రమాలకు వెన్నుదన్నుగా ఉన్న అధికారులకు కూడా భారీ మొత్తమే ముడుతుందనే విమర్శ కూడా ఉంది.

**వివరణ.. ఈ ఎర్రమట్టి తరలింపు అంశంపై కర్నూలు రూరల్ ఎంఆర్ఓను ప్రభాతవార్త వివరణ కోరగా.. ఎర్రమట్టి తరలింపు విషయం తమ దృష్టిలో లేదన్నారు. ఇప్పుడు చెప్పారు కావున విచారిస్తామని పేర్కొన్నారు. ఇక రెవెన్యూ అధికారులను ఎర్రమట్టి తరలించే వ్యక్తులు మేనేజ్ చేశామని బహిరంగంగా చెబుతున్నారనే విషయంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఎలాంటి మేనేజ్మెంట్ విషయం తనకు తెలియదన్నారు. రెవెన్యూ అధికారులకు వారితో సత్సంబంధాలు ఉన్నాయన్న కోణంపై ప్రశ్నించగా తమకు ఏమీ తెలియదు మీరేం రాసుకుంటారో రాసుకోండి అంటూ ఆయన సమాధానం ఇచ్చారు.**

## పేదల ఆరోగ్య పరిరక్షణకు జగనన్న సురక్ష

**నందవరం, అక్టోబరు 26,ప్రభాతవార్త:** పేదల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకం జగనన్న ఆరోగ్యసురక్ష అని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, ఉప సర్పంచ్ శివారెడ్డి గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన నందవరం సచివాలయం-1లో రెండవ రోజు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాన్ని గురువారం ఆయన గ్రామ సర్పంచ్ తోట సావిత్రి సందర్శించారు. ఈసందర్భంగా అక్కడ ఏరా ్పటుచేసిన ఆరోగ్యకేంద్రాన్ని పరిశీలించి వైద్యులతో వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు ఏర్పాటు చేయాలని మంచి వైద్యం అందించాలని ఆయన సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్యసురక్ష ప్రతి పేదవాని ఆరోగ్యరక్షగా ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. ఈఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని ప్రతిఒక్కరు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఆరోగ్యసమస్యలు సె ్పషలిస్టు డాక్టర్ల చేత పరీక్షలు చేయించుకొని వారి సూచనల ప్రకారం మందులు వాడుతూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. కార్య క్రమంలో ఎంపిడిఓ దశరథరామయ్య, ప్రభుత్వ వైద్యాధికారి సౌజన్యలత, చంద్రశేఖర్, బలరాం, వైసీపీ నాయకులు రమేష్‌గౌడ్, దత్తా త్రేయగౌడ్, యల్లా గౌడ్, మీసాల సంపత్ గౌడ్, చాంద్, వార్డు మెంబరు రామాంజనేయులు, సుగురప్ప, డీలర్ బంగారి, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అయాలు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, వైద్యబృందం, ప్రజలు పాల్గొన్నారు.

## పశుసంచార వాహనాల సేవలు సద్వినియోగం చేసుకోండి



**కొత్తపల్లి, అక్టోబర్26,ప్రభాతవార్త ;** సంచార పశువాహనాల సేవలు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్థకశాఖ వైద్యాధికారి భువనేశ్వరి అన్నారు.మండలంలోని శివపురం గ్రామంలో మూడురోజుల నుంచి ఈనలేక ఇబ్బందిపడుతుందని ఆ గ్రామ రైతు నరసింహనాయుడు పశుసంచారవాహనం టోల్ ఫ్రీ నెంబర్ 1962 కు సమాచారం ఇచ్చారు.పశువైద్యసిబ్బంది అక్కడికి చేరుకోని అపరేషన్ చేసి చనిపోయిన గొర్రెపిల్లను బయటకు తీశారు.గొర్రె ఆరోగ్యంగా ఉండటంతో రైతు ఆనందం వ్యక్తం చేశారు.ఇంటివద్దే మూగజీవాలకు పశుసంచార వాహనం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తామని పశుసంవర్థకశాఖ వైద్యాధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో పశు సంచారవాహన పశువైద్యులు మహమ్మద్ ఇర్ఫాన్,రైతుభరోసా సహాయకులు రాంచరణ్ తేజ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం జరిగేంతవరకు మా పోరాటం ఆగదు....



**కౌతాళంరూరల్, అక్టోబర్26, ప్రభాతవార్త ;** రైతులకు సాగునీటిని సక్రమంగా అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రైతులకు న్యాయం జరిగేంతవరకు మా పోరాటం ఆగదని మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని కామవరం గ్రామం వద్ద ఉన్న ఎల్ఎల్‌సీ హెడ్ రెగ్యులేటర్‌వద్ద వారు కాలువను పరిశీలించి అనంతరంరైతులతో కలిసి వంట వార్పు కార్యక్రమం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు మాయమాటలు చెప్పడం మాని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమానికి భారీ ఎత్తున రైతులు చేరుకొని రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. రైతులకు న్యాయం జరగకపోతే ఆందోళనలు ఉదృతం చేస్తామని, ఎండిపోయిన పంటలకు తక్షణమే నష్టపరిహారం అందజేసి రైతులను ఆదుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్పగౌడ్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్పదేని, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతిరాజు, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి కొట్రేష్‌గౌడ్, దూదేకుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సాయిబాబా, కోసిగి మండల కన్వీనర్ జ్ఞానేష్, కాశీ విశ్వనాథ్, బాపురం వెంకటేశ్వర్‌రెడ్డి, రమేష్‌గౌడ్, మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షులు టిప్పుసుల్తాన్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజబాబు, ఉమేష్‌గౌడ్, రంగస్వామి, నబిసాబ్, చిన్నబొంపల్లి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులుగా డా.కల్పన, డా.సరిత





**నంద్యాల, అక్టోబరు 26,ప్రభాతవార్త ప్రతినిధి:** ఐఎంఏ నంద్యాలశాఖ మహిళా విభాగం సర్వసభ్య సమావేశంలో రానున్న రెండు సంవత ్సరాలకు మహిళా విభాగం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఐఎంఏ నంద్యాలశాఖ మహిళా విభాగం అధ్యక్షురాలుగా డాక్టరు కల్పన, గౌరవ అధ్యక్షురాలుగా డా.నర్మదా, కార్యదర్శిగా డా.సరితా, కోశాధికారిగా డా.లలిత, ఉపాధ్యక్షులుగా డా.ధనలక్ష్మీ, డా.శశికిరణ్, సంయుక్త కార్యదర్శులుగా నేట్ల శిల్పా, డా.ప్రియదర్శిని, కార్యవర్గ సభ్యులుగా డా.షబ్నం,డా.మల్లీశ్వరి, డా.హర్షిని, డా.సాయి హరీష, డా.కీర్తిరెడ్డి, డా.సునీత, డా.కృష్ణవేణి, డా.క్రాంతి, డా.కావ్య, డా.అనుష ఎంపికయ్యారు. ఈసందర ్భంగా డా.కల్పన, డా.సరితాలు మాట్లాడుతూ నంద్యాల మహిళా వైద్య విభాగం ద్వారా విస్తృత సేవా కార్య క్రమాలు, వైద్య ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహించబోతున్నామని తెలిపారు. నూతన కార్యవర్గాన్ని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డా.రవికృష్ణ అభినందించారు. డా.రవికృష్ణ మాట్లాడుతూ నంద్యాల మహిళా వైద్య విభాగం తమ సేవల ద్వారా రాష్ట్రంలో మంచి గుర్తింపు పొందారని, అదే మార ్గంలో సేవా కార్యక్రమాల ద్వారా వైద్యులు ప్రజలకు మరింత చేరువ కావాలని అకాంక్షించారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో ఇంటివద్దకే వైద్యం



**పత్తికొండ,అక్టోబరు 26,ప్రభాతవార్త :** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఇంటివద్దకే వైద్యం అందుతుందని ఎంపిపి నారాయణదాసు, మాజీ సర్పంచ్ నాగరత్నమ్మలు అన్నారు. గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పట్టణంలోని 5వ సచివాలయ పరిధిలో నిర్వహించారు. వైద్యులు అనారోగ్య సమస్యలున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా దూసుకుపోతుందన్నారు. వాలంటరీలు,వైద్య సిబ్బంది ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు వైద్య పరీక్షలు చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరికి 7కీలక వైద్య పరీక్షలు చేసి అనారోగ్య సమస్యలు ఉంటే వైద్య సహాయానికి సూచనలు ఇస్తున్నారన్నారు. సచివాలయాల వారిగా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించి చికిత్స అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ టిఎండి హుస్సేన్,మండల కన్వీనర్ నాగరాజు,మాజీ సర్పంచ్ సోమశేఖర్,ఎంపిడిఓ కవిత,డాక్టర్ శ్యామల,పంచాయతీ కార్యదర్శి జయరాముడు,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

## ప్యాపిలి రాజకీయాలలో.. అసమ్మతి రాగాలు..!

**(తరువాయి)** రావడం బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఆర్థికశాఖ మంత్రిగా నియోజకవర్గ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. నాలుగు సంవత్సరాలలో ప్యాపిలి మండలంలోని పలు గ్రామాలకు రోడ్లు, అభివృద్ధి పనులు చేపట్టి తిరుగులేని నేతగా మారారు. అధికారంలోకి వచ్చిన తరువాత బుగ్గన బిజీగా మారిపోయి క్యాడర్‌కు దూరమయ్యారనే వాదనలను నాయకులు, కార్యకర్తలు వినిపిస్తున్నారు. కొంతమంది నేతలు మాత్రం బుగ్గన కార్యక్రమాలకు హాజరు అవుతున్నారని, ముందు నుండి బుగ్గన వెంట నడిచిన నాయకులు ప్యాన్‌కు దూరం అవుతున్నారని సమాచారం. గతంలో ప్రజా ప్రతినిధిగా వ్యవహరించిన ఒక నేత ప్రాధాన్యత ఇవ్వలేదనే సాకుతో వైకాపాకు దూరంగా ఉంటూ మొక్కుబడిగా కార్యక్రమాలకు హాజరవుతున్నారు. పంచాయితీ నిధులు రాకపోవడంతో వైకాపా సర్పంచులు అసంతృప్తిగా ఉన్నట్లు తెలిసింది. ఇటీవల బుగ్గన రాజకీయ రంగ ప్రవేశం నుండి నమ్మకంగా ఉన్న మండలానికి చెందిన ఒకనేత టిడిపిలో చేరడం సంచలనంగా మారింది. గతంలో వచ్చిన మెజారిటి రానున్న ఎన్నికలలో ప్యాన్‌కు వచ్చే అవకాశాలు లేవనే వాదనలను వినిపిస్తున్నారు. గత ఎన్నికలలో టిడిపి తరుపున పోటి చేసి ఓటమి చెందిన కెయి.ప్రతాప్ రాజకీయాల నుండి తప్పుకోవడంతో మండలంలోని జలదుర్గంలో జరిగిన టిడిపి కార్యక్రమంలో టిడిపి అధినేత చంద్రబాబు ఏకంగా ధర్మారం సుబ్బారెడ్డి టిడిపి అభ్యర్థిగా ప్రకటించి సంచలనాలకు దారితీశారు. దీనితో టిడిపి టిక్కెట్‌పై కెయి కుటుంబం పెట్టుకున్న ఆశలు నీరుగారిపోయాయి. వైకాపా అభ్యర్థిగా బుగ్గన, టిడిపి అభ్యర్థిగా ధర్మారం బరిలో నిలిస్తే మండల ప్రజలు ఎవ్వరికి అండగా నిలుస్తారనే చర్చలు సాగుతున్నాయి. మండలంలోని ధర్మారం ముమ్మరంగా కార్యక్రమాలను నిర్వహిస్తూ పట్టుకోసం ప్రయత్నిస్తున్నారు. అయితే మండలంలోని గ్రామాలలో పట్టు ఉన్న కెయి,కోట్ల వర్గీయులు ధర్మారం సుబ్బారెడ్డి కలిసి రావడం లేదనే వాదనలు ఉన్నాయి. కెయి, కోట్ల వర్గీయులు కలిసి రాకపోతే ధర్మారంకు మండలంలో పట్టు సాధించడం కష్టసాధ్యమని చెప్పవచ్చు. ప్రస్తుతం ఉన్న టిడిపి క్యాడర్‌తో మండలంలో మెజారిటిని సాధించడం గగనమేనని కార్యకర్తలే అభిప్రాయ పడుతున్నారు. వైకాపాలో పెరుగుతున్న అసమ్మతి రాగాలు బలపడితే టిడిపికి కలిసివచ్చే అంశంగా మారుతుంది. ఎన్నికలకు సమయం ఉండటంతో ప్యాపిలి మండలంలో అలకపాన్పు ఎక్కిన ప్యాన్ నేతల బుజ్జగింపులు పలిస్తే మాత్రం వైకాపాకు కలిసివస్తుందని అంచనా వేస్తున్నారు. ప్రతిపక్షనేత ఉన్న సమయంలో ఒకరీతిలో మంత్రిగా మరోరీతిలో వ్యవహరిస్తున్న బుగ్గన శైలిపై వైకాపా క్యాడర్ విస్మయం చెందుతున్నారు. గతంలో ఎమ్మెల్యేగా కార్యకర్తలకు నిత్యం అందుబోటులో ఉంటూ ఫోన్‌లో సైతం అప్యాయంగా పలకరించే బుగ్గన మంత్రిగా మారిన తరువాత కనీస పలకరింపులు కూడ లేవని ఫ్యాన్ కార్యకర్తలు మధనపడుతున్నారు. ఇదే శైలిలో బుగ్గన వ్యవహరిస్తే మాత్రం వైకాపా శ్రేణులు దూరమయ్యే ప్రమాదం లేకపోలేదు. మండలంలో బిజెపి, కాంగ్రెస్, జనసేన, వామపక్షాల ప్రభావం అంతంత మాత్రమేనని అంచనా వేస్తున్నారు. నియోజకవర్గంలో గెలుపు ప్యాపిలి మండల ప్రజల తీర్పుపై ఆధారపడి ఉందనడంలో అతిశయోక్తి కాదు. రానున్న ఎన్నికలలో అధిపత్యం కోసం వైకాపా, టిడిపి నాయకులు చేస్తున్న ప్రయత్నాలు ఎటువంటి పలితాలను ఇస్తుందో తెలుసుకోవాలంటే ఎన్నికల పలితాల వరకు ఆగాల్సిందే మరి.

## 'పేద ప్రజల ఆరోగ్య పరిక్షణకు కృషి - జడ్పీచైర్మేన్'



**పెట్నికోట(కొలిమిగుండ్ల), అక్టోబరు 26, ప్రభాతవార్త :** పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పెర్కొన్నారు. గురువారం మండలంలోని పెట్నికోట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన లభించింది. గ్రామంలో పెద్ద ఎత్తున రోగులకు వైద్య పరిక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. మరోవైపు పలువురు లబ్దిదారులకు వైఎస్అర్ కంటి వెలుగు పథకం కింద జడ్పీచైర్మేన్ ఎర్రబోతుల చేతుల మీదుగా కంటి ఆద్దాలను, మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన పౌష్టికాహార ప్రదర్శనను జడ్పీచైర్మేన్ ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జడ్పీచైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి కోరారు. ముఖ్యమంత్రి జగన్ అధికారం చేపట్టిన రోజు నుండి వైద్యంతో పాటు విద్యకు అధిక ప్రాధాన్యత నిస్తున్నారని అన్నారు. పేద ప్రజలకు సైతం కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందిస్తున్న ఘనత మన జగనన్నకే దక్కుతుందని జడ్పీచైర్మేన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రసాదరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, వైస్ ఎంపిపి క్రిష్ణారెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డి, పలువురు వైసీపీ నాయకులు, ప్రభుత్వ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## 'విద్యార్థులకు బహుమతులు ప్రధానం ..'

**కొలిమిగుండ్ల, అక్టోబరు 26, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన మోడల్ స్కూల్ నందు పోలీస్ సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించారు. గురువారం కొలిమిగుండ్ల ఎస్ఐ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్ సంజీవరెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు ఈ పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఎస్ఐ రమేష్‌రెడ్డి ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏసీయూసీఏ నూతన కార్యవర్గం ఎన్నిక

**ఆదోనిలీగల్, అక్టోబర్26, ప్రభాతవార్త ;** ఆదోని క్రిస్టియన్ యునైటెడ్ చర్చిస్ (ఏసీయూసీఏ) నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రెవరెండ్ జి.ఆనంద్‌రాజు, ఉపాధ్యక్షులుగా ఆర్‌సీఎం మండిగిరి చర్చి రెవరెండ్ ఫాదర్ కోలా విజయరాజు, ఫాస్టర్ ఎంపీ డేవిడ్, సెక్రటరీగా ఎజ్రా శ్రీధర్, జాయింట్ సెక్రటరీగా మనోహర్, థామస్‌లతో పాటు 17 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జి.ఆనందరాజు మాట్లాడుతూ క్రిష్టియన్ చర్చిస్, సంఘాల బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఆధ్యాత్మిక జీవితాన్ని అలవర్చుకోవాలని సూచించారు.

## మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

**చాగలమర్రి, అక్టోబర్26,ప్రభాతవార్త:** నవంబర్ 7వ తేదిన హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరగనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు వేణుగోపాల్,తాలుకా నాయకులు మద్దిలేటి,తిరుపతయ్యలు పిలుపు నిచ్చారు.గురువారం మండలంలోని మల్లివేముల గ్రామంలో విశ్వరూప మహాసభ గోడపత్రికను వారు విడుదల చేశారు.ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఇంటింటికి వెళ్లి మహాసభను విజయవంతం చేయాలని కోరారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధనకై మహాసభ ఏర్పాటు చేశారని మాదిగలందరూ ఈ మహాసభలో పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గౌరవాధ్యక్షులు టిఎన్ పుల్లయ్య,గ్రామ అధ్య క్షులు చింతాకు బాలఓబన్న,ఎమ్మార్పీఎస్ నాయకులు నరసింహులు, కిషోర్,రవిప్రకాష్,శ్రీనివాసులు,బాబు,ఓబులేసు,పుల్లయ్య,చిరంజీవి,బాలుడు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా అభ్యున్నతి టిడిపితోనే సాధ్యం



**బండిఆత్మకూరు, అక్టోబరు 26,ప్రభాతవార్త:** మహిళా అభ్యున్నతి టిడిపితోనే సాధ్యమని శ్రీశైలం నియోజకవర్గం మహిళా శక్తి కనీ ్వనర్ గంగాదేవి అన్నారు. గురువారం మండలంలోని వెంగళ్‌రెడ్డిపేట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అదేశాల మేరకు వెంగళ్‌రెడ్డిపేట శ్రీనివాసులు అధ్వర్యంలో మహిళాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గంగాదేవి మాట్లాడుతూ టిడిపి అవిర్భవం తరువాత మహిళలకు సరైన గుర్తింపు వచ్చిందని దివంగత టిడిపి వ్యవస్థాపకులు ఎన్‌టిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మహిళలకు అస్తిహక్కులో సమానం కల్పించారని తెలిపారు. చంద్రబాబు పాలనలో డ్వాక్రా సంఘాలు ప్రారంభించి మహిళలను ఆర్థికంగా మహాశక్తిగా మార్చిన ఘనత ఒక టిడిపికే దక్కుతుందన్నారు. మహిళలకు స్థానిక సంస్థల్లో చంద్రబాబు 50శాతం రిజర్వేషన్లు ఇచ్చి ముందుకు నడిపిన గొప్ప నాయకుడు అన్నారు. ప్రతిపేదవాడిని ధనవంతులుగా మార్చడమే చంద్రబాబు లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో ఈశ్వరయ్య, మాధవ్, మధుసూధన్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి,చిన్నఖాజ, పెద్దఖాజ, చిన్నవుశేని, మిద్దె రమణ, నడిపి మద్దిలేటి, బాలమద్దిలేటి, శివయ్య, శివనాగప్రసాద్, సిద్దయ్య, బాలయ్య అచారి, తెదేపా నాయకులు, గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలీసుల ఆయుధాల ప్రదర్శన

**చాగలమర్రి, అక్టోబర్26,ప్రభాతవార్త:** స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం ఆయుధాల ప్రదర్శన నిర్వహించారు.ఈ ప్రదర్శనను వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ రమణయ్య పోలీసులు ఆయుధాలు ఎలా వినియోగిస్తారనే అంశాలను విద్యార్థులకు వివరించారు.పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్,వివిధ రికార్డులను ఎలా తయారుచేసేది విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు,మహిళా కానిస్టేబుళ్లు,పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసిలో పార్సల్ సర్వీసు డోర్ డెలివరీ

**నంద్యాల టెక్కె, అక్టోబరు 26, ప్రభాతవార్త:** ఆర్టీసి మీది, మాది మనందరిది...ప్రజలతో మమేకమై పగలనక, రాత్రి అనక ప్రజాసేవలో నిమగ్నమయిన ఆర్టీసిని ప్రజలు సొంత సంస్థగా భావించాలని ప్రజలకు అందుబాటు ధరలతో రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని నంద్యాల ఆర్టీసి డిపో మేనేజర్ అల్లాడిఆ గంగాధర్, అసిస్టెంటు మేనేజరు నాయుడులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా నవంబరు 25 వరకు పార్సల్ డోర్ డెలివరీ మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసి కార్గోనందు వచ్చిన పార్సల్స్‌ను డోర్ డెలివరీ చేసే సౌకర్యాన్ని రాష్ట్ర వ్యాప్తంగా 84 ముఖ్య పట్టణాల్లో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పట్టణంలోని ప్రజలు ఈసౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు. వినియోగదారులు పార్సల్‌బుక్‌చేసే సమయంలో చార్జితో పాటు డోర్ డెలివరీ చార్జీలు కూడ చెల్లించాలని డోర్ నం. పిన్‌కోడ్ నం. ఖచ్చితమైన సమాచారం ఉండాలనివారు అదేశించారు.

## చట్టాల పై అవగాహన పెంచుకోండి

**ఉయ్యాలవాడ, అక్టోబర్26,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం నందు గురువారం చట్టాల పై అవగాహన పెంచుకుని జీవితంలో ప్రతి విద్యార్థి ఎలా ఉండాలి,చెడు మార్గంలో మంచి నడవడిక కలిగి ప్రయోజకులు అవ్వాలి అనే దాని పై చట్టాల పై అవగాహన కలిగి ఉండాలి అనే కార్యక్రమాన్ని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే వారి జీవితం గురించి కలలు కనాలని,కలలు కనడమే కాదు వాటిని ఎంత కష్టమైన సాధించి ఏపీజే అబ్దుల్ కలాం అన్నారని గుర్తు చేశారు.తదనంతరం రివాల్వర్‌ను ఎలా వాడాలని అనే దానిని చూపించారు.స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఉన్న రికార్డుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కొండయ్య,సుబ్బారెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి గణేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది..

**ఆస్పరి,అక్టోబరు 26,ప్రభాతవార్త :** దేవరగట్టు బన్ని ఉత్సవాలకు వెళ్లి ప్రమాదవశాత్తు చెట్టుకొమ్మ విరిగి మృతిచెందిన విద్యార్థి గణేష్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని వైసిపి కర్నూలు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కప్పట్రాళ్ల బొజ్జమ్మ అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఆస్పరిలో గణేష్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాలు జిల్లాలో ఎంతో అత్యంత వైభవంగా జరిగేవని ఆ బన్ని ఉత్సవాలను తిలకించేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు చెట్టు కొమ్మ విరిగి గణేష్ మృతిచెందడం చాలా బాధాకరమన్నారు. వారి తల్లిదండ్రులకు ఒక్కగానొక్క కొడుకు ఉండడంతో శోకసముద్రంలో మునిగిపోయారన్నారు. వారి తల్లిదండ్రులకు వైసిపి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది,గ్రామపెద్దలు చాపల మహానంది, సోమప్ప,వీరేష్,భరత్, మల్లికార్జున,ప్రతాప్,అలారుదిన్నె మహానంది తదితరులున్నారు.

## ప్రజలను మోసం చేసిన పాలక పార్టీలు

**ఆస్పరి,అక్టోబరు 26,ప్రభాతవార్త :** రాష్ట్రానికి ప్రత్యేకహోదా,వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని మేము తెస్తామని చెప్పిన పాలక పార్టీలు ప్రజలను మోసం చేశాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామాంజనేయులు,కెవి నారాయణలు అన్నారు. లౌకికవాదం ప్రజాస్వామ్య పరిరక్షణ అసమానతలు లేని అభివృద్ధి కోసం చేపట్టిన బస్సుయాత్ర ఈ నెల30వ తేదిన ఆదోనిలో ప్రారంభించడం జరుగుతుంది అందులో భాగంగా బహిరంగ సభ విజయవంతం చేయాలని గురువారం శంకరబండ,చిరుమాన్‌దొడ్డి,అలిగేర,చిగిలి,నగరూరు,బిణిగేరి,తంగరడోన,తరువగల్లు,దొడగొండ,బైలుపత్తికొండ,గార్లపెంట,డి కోటకొండ,కారుమంచి,ములుగుందం,పలుకూరుబండ గ్రామాల్లో జీపుజాతను ప్రారంభించారు. రెండ్రోజుల పాటు ఈ జీపుజాత జరుగనుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం,రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు కలవరపరుస్తున్నాయన్నారు. మన బ్రతుకులను,రాష్ట్ర భవిష్యత్తును సక్రమ మార్గంలో నడిపించడానికి ప్రజలందరు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు హనుమంతు,మండల నాయకులు బాలకృష్ణ,రంగస్వామి,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రవి,సిపిఎం సీనియర్ నాయకులు మాణిక్య రంగప్ప,మధురెడ్డి,డివైఎఫ్ఐ నాయకులు మురళీ,నవీన్ తదితరులున్నారు.

## ఏపీటీఎఫ్ ధర్నాను జయప్రదం చేయండి

**బనగానపల్లె, అక్టోబర్26,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయులుగా 30 నుండి 40 సంవత్సరాలు సేవ చేసి విశ్రాంత సమయంలో ఎటువంటి సామాజిక భద్రతలేని జీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ పాత పెన్షన్ సాధనకై ఈనెల 29వ తేది ఏపీటీఎఫ్ ధర్నాకు పిలుపునిచ్చిందని కావున రాష్ట్ర నలుమూలాల నుండి ఉద్యోగ,ఉపాధ్యాయులు ధర్నా విజయవంతం చేసేందుకు తరలివచ్చి జీపీఎస్‌ను వ్యతిరేకిస్తూ నిరసన తెలియజేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.మాధవస్వామి పిలుపునిచ్చారు.పట్టణంలోని ఎంపిడివో కార్యాలయం ఎదురుగా గాంధీ విగ్రహం దగ్గర రాష్ట్రస్థాయి పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా మాధవస్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2004 కంటే ముందు నియమించబడిన ఉద్యోగ,ఉపాధ్యాయులను పాత పెన్షన్‌లోకి తీసుకురావాల్సిందిగా మెమో జారీ చేసినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ వారిని కూడా జీపీఎస్ విధానంలోకి తీసుకురావడం అన్యాయమని వెంటనే 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పెన్షన్ వర్తింపజేయాలని కోరారు.ఉద్యోగుల,ఉపాధ్యాయుల మొహంలో సంతోషాన్ని నింపుతామని చెప్పి ఆర్థికపరమైన అంశాలు ఎప్పటికప్పుడు తీరుస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఈ రోజు మాటతప్పి మడమ తిప్పి రూ.31వేల కోట్లకు పైగా బకాయిలను విడుదల చేయకుండా ఉద్యోగ,ఉపాధ్యాయుల మొఖాల్లో దు:ఖాన్ని మిగిల్చారని వెంటనే బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అలాగే కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు మూడు నెలలుగా జీతాలులేక చిన్న పిల్లలు దాచుకునే చిల్లర డబ్బులతో జీవనం సాగిస్తున్నా దుర్భర పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.కనుక వెంటనే వారికి జీతాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేసే 117 జీవోను వెంటనే రద్దుచేసి ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.ఆంగ్ల బోధనకు సమాంతరంగా మాతృభాషను కంటిన్యూ చేయాలని,అలాగే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 35వేల ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం గాంధీ విగ్రహం ఎదురుగా ధర్నా పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహా అధ్యక్షులు ఎం.మధుసూదన్‌రావు,రాష్ట్ర కౌన్సిలర్ సుబ్బరాయుడు,ఏపీటీఎఫ్ బనగానపల్లె మండల అధ్యక్షులు వెంకటకృష్ణుడు,అవుకు మండల ప్రధాన కార్యదర్శి ఓబులేసు,బేతంచెర్ల మండల అధ్యక్షులు మహబూబ్ బాషా,శేఖర్,రఫి,మహమ్మద్ రఫి,రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం

**బనగానపల్లె, అక్టోబర్26,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మీరాపురం గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంపిడివో ఏ.శివరామయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.మీరాపురం గ్రామంలో గురువారం జరిగిన ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేషమైన స్పందన లభించింది.ఈ కార్యక్రమాన్ని యాగంటి ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,బత్తుల రాంమోహన్‌రెడ్డి,డాక్టర్ శివశంకరుడులు ప్రారంభించారు.గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 1120 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు.ఎంపిడివో శివరామయ్య,డాక్టర్ శివశంకరుడులు మాట్లాడుతూ పేదలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరంలాంటిదన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు.ఈ శిబిరంలో ప్రతి నిత్యం ఆశావర్కర్,ఏఎన్ఎం అందుబాటులో ఉండి ఫ్యామిలీ డాక్టర్ ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతోనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వారు తెలిపారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి మీరాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజల నుంచి అనుహ్య స్పందన లభించిందని వారు తెలిపారు.ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో నల్లగట్ల వెంకటేశ్వర్లు,బనగానపల్లె గ్రామ పంచాయతీ ఈవో ఖలీల్,బత్తుల మల్లేశ్వరరెడ్డి,ఆశావర్కర్లు,ఏఎన్ఎంలు ,పంచాయతీ సెక్రటరీలు,డాక్టర్ సోహేల్,వైద్య సిబ్బంది,గ్రామ సచివాలయ సిబ్బంది,వలంటీర్లు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ క్రాప్ బుకింగ్ రైతుల వివరాలు ప్రదర్శన



**కౌతాళంరూరల్, అక్టోబర్26, ప్రభాతవార్త ;** మండలంలోని నదిచాగి గ్రామంలో ఈ క్రాప్ బుకింగ్ చేసుకున్న రైతుల వివరాలను నోటీస్ బోర్డులో మండల వ్యవసాయ అధికారి శేషాద్రి ఆదేశాల మేరకు ప్రదర్శించినట్లు గ్రామ వ్యవసాయాధికారి వెంకటేష్ తెలిపారు. రెండు గ్రామాల రైతులు పబ్లిక్ నోటీసు బోర్డులో ఉన్న పంటల నమోదు వివరాలను ప్రతిఒక్కరూ చూసుకోవాలన్నారు. వాటిలో సాంకేతిక లోపంతో ఈ క్రాప్ బుకింగ్ చేసుకుని కూడా రైతుల వివరాలు లేని సమయంలో మా దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయాధికారితో పాటు బోయ బసవరాజు, కంసాలి పరమేష్, బసవన్నగౌడ్, మడివాళ చంద్ర, ఈరయ్య, మారెప్ప, విరుపాక్షి తదితరులు పాల్గొన్నారు

